RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 03 సంచిక 488 శుక్రవారం 11 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneousy Published from Andhra Pradesh &Telangana



# రూ.76 కోట్లు నష్టం

## కార్మిక సంఘాల ఐక్యత... సమ్మెకు విస్తృత మద్దతు

## సమ్మెతో సింగరేణిపై పెను భారం... ఉత్పత్తి, వేతన నష్టాలు

## కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల పోరు

## బీజేపీ అనుబంధ సంఘం భిన్న వైఖరి

## ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని యాజమాన్యం విజ్ఞప్తి

*కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా, సింగరేణి కార్మికులు ఒకరోజు టోకెన్ సమ్మెకు దిగారు. ఈ సమ్మె సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం కలిగించింది.ఈ ఒక్క రోజు సమ్మెతో సింగరేణికి భారీ నష్టం వాటిల్లిందని అంచనా. దాదాపు 76 కోట్ల విలువైన బొగ్గు ఉత్పత్తి నిలిచిపోనుంది. సుమారు 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడుతుంది. అంతేకాకుండా, సమ్మెలో పాల్గొనే కార్మికులకు కూడా దాదాపు 13 కోట్ల వేతన నష్టం వాటిల్లుతుంది. వాస్తవానికి ఈ సమ్మెను మార్చి 20న నిర్వహించాలని నిర్ణయించినా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది.*

**కరీంనగర్, జూలై 10:** సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఐదు జాతీయ సంఘాల్లో నాలుగు – ఐఎన్‌టీయూసీ , ఏఐటీయూసీ హెచ్ఎంఎస్ , సీఐటీయూ – ఈ సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించాయి. బీఆర్ఎస్ అనుబంధ సంఘమైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కూడా సమ్మెకు మద్దతు తెలిపింది. విప్లవ కార్మిక సంఘాలు సైతం సింగరేణి సమ్మెకు మద్దతు పలికాయి. కార్మికుల హక్కులను పరిరక్షించుకోవాలంటే సమ్మెలో తప్పకుండా పాల్గొనాలని కార్మిక సంఘాలు విస్తృతంగా ప్రచారం చేశాయి. సమ్మెను విజయవంతం చేసేందుకు గేట్ మీటింగ్స్ నిర్వహించి, కార్మికులను సమాయత్తం చేశాయి.


యాజమాన్యం విజ్ఞప్తి: ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని కోరక సమ్మె చేస్తే సింగరేణిపై తీవ్ర భారం పడుతుందని, ఉత్పత్తికి ఆటంకం ఏర్పడుతుందని యాజమాన్యం ఆందోళన చెందుతోంది. కార్మికులు ఉత్పత్తిపై దృష్టి సారించి సహకరించాలని సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అయితే, కార్మిక సంఘాలు మాత్రం యాజమాన్యం విజ్ఞప్తిని తిరస్కరిస్తూ, కార్మికుల హక్కుల పరిరక్షణ

మిగతా 2లో

# ‘సరిగ్గా ఎన్నికలకు ముందే ఎందుకు’

## బిహార్ ఓటరు జాబితా సవరణ డ్రైవ్‌పై ఈసీకి ‘సుప్రీం’ ప్రశ్న

## ఓట్లు కోల్పోయే వారు అప్పీల్ చేసుకునే ఛాన్స్



ఓటరు జాబితాల సవరణ డ్రైవ్ చేపట్టడం అనేది సమస్యే కాదని, అయితే దానికి ఇది సరైన సమయమా? అని ఈసీని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధాంశు ధూలియా ప్రశ్నించారు. ఈ ఏడాది చివర్లోనే బిహార్ అసెంబ్లీ ఎన్నికలున్నాయని, ఇలాంటప్పుడు ఓటరు జాబితాల నుంచి ఎవరి పేర్లనైనా తొలగిస్తే వారు అప్పీల్ చేసుకోవడానికి తగిన సమయం మిగలదన్నారు.



# ‘కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు’

## ‘రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదు’

## ఐదేళ్ల పాటు నేనే కొనసాగుతా కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

# అసమర్థ పాలన వల్లే వంతెన, విమాన ప్రమాదాలు

## దేశంలో ప్రమాదాలు సర్వసాధారణం


## విపరీతంగా పెరిగిపోయిన అవినీతి, అసమర్థత

## బీజేపీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తీవ్ర విమర్శలు



కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నేతలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. బీజేపీ నాయకత్వ సంక్షోభం, అసమర్థ పాలన కారణంగా అన్ని విభాగాల్లోనూ అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. అందుకే గుజరాత్‌లో వంతెన కూలిపోవడం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి విషాద ఘటనలు జరిగాయని పేర్కొన్నారు.

# కొత్త వ్యూహం



## తెలుగు రాష్ట్రాల్లో విధేయతకే పెద్దపీట

## వలస నేతల్లో పునరాలోచన

**హైదరాబాద్, జూలై 10**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలుగు రాష్ట్రాల్లో కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ పట్ల నిబద్ధత, నేపథ్యం, మరియు పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన వారికే అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. ఈ కొత్త వ్యూహం ఇతర పార్టీల నుండి వచ్చిన నేతల్లో కొంత అసంతృప్తిని రేకెత్తిస్తున్నప్పటికీ, కేంద్రంలో అధికారంలో ఉండటంతో వారు ప్రస్తుతానికి మౌనంగా ఉన్నారు. అయితే, త్వరలోనే వారు తమ భవిష్యత్తుపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

తెలంగాణలో నిబద్ధతకు పట్టం

తెలంగాణ నుండి కేంద్ర మంత్రి పదవులు రెండూ పార్టీలో సీనియర్ నేతలు, దశాబ్ద కాలంగా పార్టీతో అనుబంధం ఉన్న కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్‌లకు కేటాయించారు. ఇక్కడ సామాజిక వర్గాలను పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం పార్టీకి నిబద్ధతతో పనిచేసిన వారికే ప్రాధాన్యత ఇచ్చారు.రాజ్యసభ స్థానం: రాజ్యసభ స్థానాన్ని కూడా పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న కె. లక్ష్మణ్‌కు కేటాయించారు.

రాష్ట్ర అధ్యక్ష పదవి: రాష్ట్ర అధ్యక్ష పదవిపై ఇతర పార్టీల నుండి వచ్చిన నేతలు ఆశలు పెట్టుకున్నప్పటికీ, పార్టీకి విధేయుడిగా ఉంటున్న కె. రామచంద్రరావును అధ్యక్షుడిగా

మిగతా 2లో



## 17 వేలకు పైగా ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ సిద్ధం

## దేశానికే ఆదర్శంగా కులగణన

## రెండు విద్యాసంస్థలను వర్సిటీలుగా మార్చేందుకు నిర్ణయం

## గోశాలల నిర్వహణ పాలసీకి ఆమోదం

## కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

# బీసీ బిల్లుకు కేంద్రం అడ్డంకులు

## బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తాం

**హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి కేంద్రం అనేక అడ్డంకులను పెడుతోందని పొంగులేటి ఆక్షేపించారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు భవిష్యత్‌లో ఏ అడ్డంకులు రాకుండా ఏజీ సలహాలు తీసుకున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని పొంగులేటి

మిగతా 2లో

# కేసీఆర్‌కు వైద్య పరీక్షలు పూర్తి

## సాధారణ వైద్య పరీక్షల కోసం యశోద ఆస్పత్రికి వచ్చిన మాజీ సీఎం



వైద్యుల సూచన మేరకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. దీంతో ఆసుపత్రి వద్దకు బీఆర్ఎస్‌నేతలు, పార్టీ కార్యకర్తలు చేరుకున్నారు.

2

# ఐఐహెచ్‌టీని పోచంపల్లికి తరలించాలి




2

# గోదావరిలో పెరుగుతున్న వరద ప్రవాహం

## భద్రాచలం వద్ద 24 అడుగుల నీటి మట్టం

## ముందస్తు జాగ్రత్తగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు



2

## అసమర్థ పాలన వల్లే వంతెన, విమాన ప్రమాదాలు

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నేతలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. బీజేపీ నాయకత్వ సంక్షోభం, అసమర్థ పాలన కారణంగా అన్ని విభాగాల్లోనూ అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. అందుకే గుజరాత్‌లో వంతెన కూలిపోవడం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి విషాద ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. సమయం వచ్చినప్పుడు బీజేపీ నాయకులకు ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'దేశంలో ప్రమాదాలు సర్వసాధారణం అయ్యాయి. కొన్ని సార్లు రైలు ప్రమాదాలు. మరికొన్ని సార్లు వంతెనలు ప్రారంభించిన కొద్దిరోజులకే పగుళ్లు ఏర్పడటం. అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాదం నుంచి ప్రజల ఇంకా కోలుకోకముందే వంతెన ప్రమాదం జరిగింది. ఆ వార్త నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది. 12 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. నివేదికల ప్రకారం మూడేళ్ల క్రితమే వంతెన ప్రమాదకరంగా ఉన్నట్లు హెచ్చరికలు వచ్చాయి. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. 2021 నుంచి గుజరాత్‌లో ఇది ఏడో వంతెన ప్రమాదం' అని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు.

15కు చేరిన మృతుల సంఖ్య

గుజరాత్ వడోదరలో వంతెనకూలి వాహనాలు నదిలో పడ్డ ఘటనలో మరో నలుగురి మృతదేహాలు లభ్యమవగా మృతుల సంఖ్య 15కు చేరింది. మరో నలుగురి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. వారికోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు ఎన్‌డీఆర్ఎఫ్ తెలిపింది. నదిలో మరో రెండు వాహనాల్ని గుర్తించినట్లు పేర్కొంది. మహిసాగర్ నదిపై సౌరాష్ట్ర, సెంట్రల్ గుజరాత్‌ను కలిపే 40 ఏళ్ల నాటి వంతెన బుధవారం కూలింది. ఒక్కసారిగా దానిపై ప్రయాణిస్తున్న వాహనాలు నదిలో పడిపోయాయి. కొందరు గాయాలతో బయటపడ్డారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.4 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు క్షతగాత్రులకు చెరో రూ. 50వేల ఆర్థిక సాయం ప్రకటించాయి.

## బొగ్గు ఉత్పత్తికి 76 కోట్ల నష్టం!

కోసమే సమ్మెకు వెళ్తామని స్పష్టం చేశాయి.

బీజేపీ అనుబంధ సంఘం భిన్న వైఖరి ఈ సమ్మెకు సంబంధించి బీజేపీ అనుబంధ సంఘం బీఎంఎస్ మాత్రం దూరంగా ఉంది. ఇది కార్మిక సంఘాల మధ్య భిన్న వైఖరిని స్పష్టం చేస్తోంది.

## కొత్త వ్యూహం

నియమించారు. ఇది పార్టీలో అంతర్గత విధేయతకు ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లోనూ బీజేపీ ఇదే తరహా వ్యూహాన్ని అనుసరిస్తోంది.

మంత్రి పదవులు: కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే తమకు మంత్రి పదవి ఖాయమని అనేక మంది అంచనా వేసుకున్నప్పటికీ, వారందరినీ పక్కన పెట్టి సత్యకుమార్ యాదవ్‌ను ఎంపిక చేశారు.

కేంద్ర మంత్రివర్గం: కేంద్ర మంత్రివర్గంలో పురంద్రీశ్వరి వంటి ప్రముఖులను పక్కన పెట్టి, పార్టీకి నిబద్ధత కలిగిన నేత శ్రీనివాసవర్మను ఎంపిక చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

రాజ్యసభ సభ్యత్వం: రాజ్యసభ సభ్యుడిగా పాకా వెంకట సత్యనారాయణ ఎంపిక కూడా ఇదే తరహా నిర్ణయం.

పార్టీ అధ్యక్ష పదవి: తాజాగా పార్టీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ మాధవ్‌ను ఎంపిక చేయడంతో, ఇతర పార్టీల నుండి వచ్చిన నేతలకు ఇకపై ఉన్నత పదవులు దక్కబోవన్న సంకేతాలు స్పష్టంగా వెలువడినట్లు రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

వలస నేతల్లో పునరాలోచన

భవిష్యత్తులోనూ ఎంపికలు ఇలాగే ఉంటాయని బీజేపీ నాయకత్వం స్పష్టం చేస్తుండటంతో, ఇతర పార్టీల నుండి బీజేపీలోకి వచ్చిన నేతలు కొంత పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. తమ భవిష్యత్తు రాజకీయ ప్రయాణంపై వారు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ కొత్త విధానం బీజేపీకి పార్టీ బలోపేతానికి ఎలా దోహదపడుతుందో వేచి చూడాలి.

## ఐఐహెచ్‌టీని పోచంపల్లికి తరలించాలి

హైదరాబాద్, జూలై 10 : హైదరాబాద్‌లో తాత్కాలికంగా కొనసాగుతున్న కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ)ని యాదాద్రి జిల్లా పోచంపల్లికి తరలించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. హ్యాండ్లూమ్ టెక్నాలజీ పోచంపల్లి నుంచే శాశ్వతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, తరలింపు ప్రక్రియను ఏడాదిలోగా పూర్తి చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు అందచేసే మహిళశక్తి చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలని కోరారు. చేనేత పథకాలపై గురువారం సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ నేత కార్మికులకు అమసరమైన నూలును అందుబాటులో ఉంచాలని, ఇందుకు వేములవాడ నూలు డిపోను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. నష్టాల్లో ఉన్న టెస్కో షోరూంలను లాభాల్లో ఉన్న షోరూంలలో విలీనం చేయాలని ఆదేశించారు.

## కేసీఆర్‌కు వైద్య పరీక్షలు పూర్తి

హైదరాబాద్: వైద్యుల సూచన మేరకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. దీంతో ఆసుపత్రి వద్దకు బీఆర్ఎస్‌నేతలు, పార్టీ కార్యకర్తలు చేరుకున్నారు. కేసీఆర్‌కు వైద్య పరీక్షలు పూర్తి అయ్యాయి. అనంతరం ఆయన నందినగర్ నివాసానికి వెళ్లారు. ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరగా అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు మానిటర్? చేయడానికి రెండు రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న ఆయన డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆతర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటుందని డిశ్చార్జి సమయంలో వైద్యులు సూచించారు. ఈ క్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు.

# గోదావరిలో పెరుగుతున్న వరద ప్రవాహం

భద్రాచలం: భద్రాచలంలో గోదావరి వరద క్రమ క్రమంగా పెరుగుతోంది. మంగళవారం రాత్రి 20 అడుగులు ఉండగా బుధవారం సాయంత్రం 6 గంటలకు 24 అడుగులను నీటి మట్టం దాటింది. ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాల కారణంగా వాగులు పొంగడంతో గోదావరి నదికి వరద చేరుతోంది. భద్రాచలంలోని స్నానఘట్టాల కింది వైపు మునగడంతో పూజా సామగ్రిని విక్రయించే చిరు వ్యాపారులు తమ దుకాణాలను కరకట్టపైకి చేరవేశారు. శ్రీ సితారామచంద్రస్వామి ఆలయానికి వచ్చిన భక్తులు పుణ్యస్నానాలను ఆచరించారు. ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందస్తు హెచ్చరిక బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. గజ ఈతగాళ్ల బృందాన్ని నది వద్ద ఉంచారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకోవడానికి వీలుగా లాంచీలు, పడవలను సిద్ధం చేశారు.



నాగర్జున సాగర్‌కు కొనసాగుతున్న వరద : ఎగువ ప్రాంతం నుంచి వరద కొనసాగుతుండడంతో సాగర్ జలాశయ నీటిమట్టం కూడా పెరుగుతోంది. బుధవారం రాత్రి 9 గంటలకు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 1,16,757 క్యూసెక్కుల వరదనీరు విడుదల కాగా ప్రాజెక్టు నీటిమట్టం 535.10 అడుగులకు చేరింది. సాగర్ నుంచి ఎడమ కాల్వ ద్వారా 3,146 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,500 క్యూసెక్కులు మొత్తం 4,646 క్యూసెక్కుల నీటిని అధికారులు కిందికి విడుదల చేస్తున్నారు. నీటిమట్టం క్రమంగా పెరుగుతూ ప్రధాన ఆనకట్ట ఎడమ వైపు ఉన్న మట్టి కట్టను నీళ్లు తాకాయి. శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 3,146 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 1,500 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుండగా శ్రీశైలం ప్రధాన ఆనకట్ట నుంచి నుంచి లక్షా 16 వేల 757 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.10 అడుగులకు చేరి ప్రాజెక్టు నిడుకుండను తలపిస్తూ జలకళను సంతరించుకుంది.

## 'సరిగ్గా ఎన్నికలకు ముందే ఎందుకు'

ఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేయాలన్న ఎన్నికల సంఘం నిర్ణయం వివాదాస్పదమవుతోంది. దీనిని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ఈసీ చర్యను అత్యున్నత ధర్మాసనం సమర్థించింది. ఇది రాజ్యాంగం ప్రకారం జరుగుతున్న ప్రక్రియేనని వ్యాఖ్యానించింది. అయితే ఈసీ ఎంచుకున్న సమయంపైనే తమకు అభ్యంతరం ఉందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఓటరు జాబితాల సవరణ డ్రైవ్ చేపట్టడం అనేది సమస్యే కాదని, అయితే దానికి ఇది సరైన సమయమా? అని ఈసీని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధాంశు ధూలియా ప్రశ్నించారు. ఈ ఏడాది చివర్లోనే బిహార్ అసెంబ్లీ ఎన్నికలున్నాయని, ఇలాంటప్పుడు ఓటరు జాబితాల నుంచి ఎవరి పేర్లనైనా తొలగిస్తే వారు అప్పీల్ చేసుకోవడానికి తగిన సమయం మిగలదన్నారు. ఓటు హక్కును కోల్పోయేవారు, ఎన్నికల కంటే ముందే దాన్ని తిరిగి పొందేందుకు అప్పీల్ చేసుకునేందుకు సమయం తప్పక ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితాలు ఫైనలైజ్ అయ్యే వరకు వాటిని కోర్టులు పరిగణనలోకి తీసుకోవని, అలాంటప్పుడు అకస్మాత్తుగా ఓటుహక్కును కోల్పోయిన వారు అప్పీల్ చేసుకునే అవకాశాన్ని కోల్పోతారని జస్టిస్ సుధాంశు ధూలియా ఈసీకి తెలిపారు. ఓటరు జాబితాల సవరణ డ్రైవ్ చేపట్టడంలో తప్పేమీ లేదని, అయితే త్వరలో జరిగే బిహార్ అసెంబ్లీ పోల్స్‌తో సంబంధం లేకుండా దాన్ని నిర్వహించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి ఎన్నికల సంఘాన్ని ఆదేశించారు.

ఈసీకి సుప్రీంకోర్టు 3 ప్రశ్నలు

ఇది చాలా ముఖ్యమైన అంశమని, ప్రజాస్వామ్యపు పునాదులతో సంబంధం కలిగినదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈసీ అధికారాలు, అనుసరిస్తున్న విధానాలను పిటిషనర్లు సవాల్ చేస్తున్నారని పేర్కొంది. పిటిషనర్లు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని ఈసీకి సుప్రీంకోర్టు బెంచ్ సూచించింది. ఈసీకి సుప్రీంకోర్టు బెంచ్ మూడు ముఖ్యమైన ప్రశ్నలను సంధించింది.

ఓటరు జాబితాల సవరణకు ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టేందుకు ఈసీకి ఉన్న అధికారమేంటో చెప్పండి?

ఓటరు జాబితాల సవరణ డ్రైవ్‌కు సంబంధించిన సమీక్షా ప్రక్రియ ఎలా చెల్లుబాటు అవుతుందో చెప్పండి?

సరిగ్గా బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందే ఓటరు జాబితాల సవరణ డ్రైవ్‌ను ఎందుకు చేపడుతున్నారో చెప్పండి?

## 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు'

కర్ణాటక: కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై వస్తున్న వార్తలపై సీఎం సిద్ధరామయ్య క్లారిటీ ఇచ్చారు. కర్ణాటకలో సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఓ ఆంగ్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను కొట్టిపారేశారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని వెల్లడించారు.' రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదని వెల్లడించారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని, వాటిని తాము అమలు చేస్తామని వివరించారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణ్‌దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత్తలేదని చెప్పారు. అయితే, డీకే శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని ఆయన అంగీకరించారు. తాను గురువారం అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని, కానీ ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్‌మేషన్ లేదని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగానే ఉందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. నిధుల కొరత లేదని, తగినన్ని నిల్వలు ఉన్నాయని వివరించారు. ఒకట్రెండ్ ఇబ్బందులు ఉండొచ్చని, అంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసినట్లు కాదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని, ముఖ్యంగా ఈడీ కాంగ్రెస్ నాయకులనే టార్గెట్ చేస్తోందని విమర్శించారు.

# బీసీ బిల్లుకు కేంద్రం అడ్డంకులు

వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ జారీ చేసేందుకు కేబినెట్‌లో ఆమోదం తెలిపామని వెల్లడించారు. సుమారు 4 గంటలపాటు కేబినెట్ భేటీ కొనసాగింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. మంత్రివర్గ భేటీ ముగిసిన తర్వాత సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావుతో కలిసి పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి మంత్రివర్గ నిర్ణయాలను మీడియాకు తెలిపారు.



కేబినెట్ కీలక నిర్ణయాలు : కేబినెట్‌లో కీలక అంశాలను ఆమోదించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ప్రతిష్ఠాత్మకమైన 2 విద్యాసంస్థలను వర్సిటీలుగా మార్చేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అమిటీ విద్యాసంస్థకు వర్సిటీ హోదా ఇచ్చేందుకు నిర్ణయించామని తెలిపారు. అమిటీ, సెంటిమేరీ రీహాబిటేషన్ విద్యాసంస్థలో రాష్ట్ర విద్యార్థులకు 50 శాతం సీట్లు కల్పిస్తామన్నారు. గోశాలల నిర్వహణకు పాలసీ తీసుకొచ్చేందుకు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు.

కేంద్రం అనేక అడ్డంకులు పెడుతోంది : రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తి చేశామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. దేశానికే ఆదర్శంగా కులగణనను పూర్తి చేశామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో హామీ ఇచ్చామన్నారు. దానిపై అసెంబ్లీలో బిల్లు కూడా ఆమోదించి కేంద్రానికి కూడా పంపినట్లుగా గుర్తుచేశారు. ఈ విషయానికి సంబంధించి కేంద్రమంత్రులతో అనేక సార్లు చర్చించినట్లుగా వివరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 17 వేలకు పైగా ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలండర్ సిద్ధంగా ఉందని వెల్లడించారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించినట్లుగా తెలిపారు.

ప్రతి మూడు నెలలకు ఓ సారి రివ్యూ చేస్తాం : కేబినెట్‌లో పలు ముఖ్యమైన అంశాలకు సంబంధించి చర్చ జరిగిందని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఇవాళ్టితో కలిపితే 19 కేబినెట్ సమావేశాలు నిర్వహించామన్నారు. ఇప్పటివరకు 321 అంశాలను కేబినెట్ ఆమోదించింది. గత కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై ప్రతి 3 నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామని పొంగులేటి తెలిపారు. గత కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై ప్రతి 3 నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తి చేశాం. దేశానికే ఆదర్శంగా కులగణనను పూర్తి చేశామని పొంగులేటి వివరించారు. మీడియా సమావేశంలో ఆయనతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలు పాల్గొన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక
శుక్రవారం జూలై 11 2025


# రంగులతో కాదు ర్యాంకులతో సత్తా

ఆవందాలవలన //ప్రజాప్రతినిధి :చాటుతున్న ప్రభుత్వ పాఠశాలలులి సరుబుజ్జి ప్రభుత్వ పాఠశాలల్లో సమయం ఆటవిడుపులతో ఒత్తిడి లేని నాణ్యమైన విద్య పాతపాడు ప్రభుత్వ పాఠశాల మెగా పేరెంట్స్ మీటింగ్ లో టిడిపి నేతలు పాతపాడు ప్రభుత్వ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్సమావేశంలోపాల్గొన్న .పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మధరావు గారి ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు పాఠశాల అభివృద్ధికి మరియు భోధనా పద్ధతులు విధ్యార్ధుల సమస్యలపై చర్చించారు.కూన రవికుమార్ గారి దృష్టికి తీసుకెళ్తామని





తెలిపారు.నందివాడ గోవిందా రావు జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రంగులు వేస్తే నేడు కూటమి ప్రభుత్వం ర్యాంకులతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది అని అన్నారు.సమయం,ఆటవిడుపులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్ధులకు ఒత్తిడి లేని నాణ్యమైన విద్యను అధునాతన భోధనా పద్ధతులలో అందించడం జరుగుతుందని పిల్లలు మానసికంగా ఉల్లాసంగా చదువుపై ఆసక్తి చూపగలుగుతారని తెలిపారు. స్కూల్ చైర్మన్ బి రాజు మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా అందరి పిల్లలకు 13 వేల రూపాయలు అందించడం జరుగిందని తెలిపారు విద్యావ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని పిల్లలను బడికి పంపి మంచి విద్యావేత్తలుగా తీర్చిదిద్దాలని తెలిపారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్ధులకు అందించే భోజనాన్ని తల్లిదండ్రులతో కలిసి పరీక్షించారు.పాఠశాల విధ్యార్ధుల కొరకు స్పోర్ట్స్ సామాగ్రి అందజేస్తామని తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టిడిపి నాయకులు టంకాల హరి గోవిందా రావు అప్పన్న చిన్నాల అప్పారావు బాడాన యమున ఉపాధ్యాయులు విద్యార్ధుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# తొలి అడుగు కార్యక్రమంలో సంబరాలు నాగంపల్లి గ్రామస్తులు.....

మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం : గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండల నాగంపల్లి గ్రామం బూత్ నంబర్ 206 లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశం మేరకు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి సంవత్సరం రోజుల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ పెన్షన్లు పెంపుదల తల్లికి వందనం దీపం 2 పథకం ద్వారా మహిళల గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందజేయడం ఆర్టీసీ బస్సు



మహిళలకు ఉచిత ప్రయాణం ఆగస్టు 15 నుంచి అమలుచేసే కార్యక్రమం వాటి గురించి కరపత్రాలను నాయకులతో కలిసి పంపిణీ చేసి అదేవిధంగా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్న ఇంటింటికి వెళ్లి తెలుసుకుని మై టిడిపి యాప్ నందు పొందుపరుస్తూ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి లబ్ధిదారులు నుండే చంద్రబాబు ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల గురించి సమాచారాన్ని రాబడుతూ లైవ్ లో కార్యక్రమం నిర్వహించడమైనది గ్రామానికి విచ్చేసినరాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డిని శాలువాతో సత్కరించారు సీనియర్ నాయకుల పున్నారావు నాగేశ్వరరావు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి మహేష్ రెడ్డి మురళి యాదవ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్బరామిరెడ్డి బూతు కన్వీనర్ సుబ్రమణ్యం రెడ్డి యూనిట్ ఇంచార్జ్ మునయ్య చంద్రారెడ్డి ఎక్స్ సర్పంచ్ జయ చంద్ర రెడ్డి గ్రామ పార్టీ నాయకులు ముని రెడ్డి రామచంద్రారెడ్డి చంద్రయ్య ఈశ్వర్ రెడ్డి సుధాకర్ నర్సారెడ్డి మహానంద రెడ్డి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం...

మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం :ఏర్పేడు మండలం అంజిమేడు అంగన్వాడి కేంద్రంలో నూతనంగా అంగన్వాడి కేంద్రంలో ప్రవేశం పొందిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు .అంగన్వాడీ కేంద్రం టీచర్ స్వర్ణలత తల్లులందరిని పిలిపించి నూతనంగా అంగన్వాడి కేంద్రంలో చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడి కేంద్రంకు క్రమం తప్పకుండా పంపి ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ప్రగతి సిబ్బంది మురుగయ్య వెంకటేశు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పేదింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్రంలో డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో కొమ్మూరి మాట్లాడుతూ నిరుపేద ప్రజల సొంతింటి కలని నిజం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తుందని ప్రజలకు ఇచ్చిన ఆర్

## -కాంగ్రెస్ తోనే అభివృద్ధి డిసిసి అధ్యక్షులుకొమ్మూరిప్రతాపరెడ్డి

గ్యారంటీలను అమలు చేస్తుందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు రాష్ట్రాన్ని దివాలా తీయించిందని ఇప్పుడిప్పుడే ఆర్థిక పరిస్థితి చక్కదిద్ది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నిరుపేదలందరికి,ఇండ్లు లేని వారికి ఇల్లు కట్టేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదవారికి న్యాయం అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్మురవి,పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి,మంజ మల్లేశం, ఆడేపు నరేందర్, మంచాల చిరంజీవిలు, జహురుద్దీన్,ఇతర నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం కొమరవెల్లి మండల కేంద్రంలోని తపాస్ పల్లి గ్రామంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్,ఆధ్వర్యంలో నిరుపేద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఈరోజు ముగ్గు పోయడం



జరిగింది.ఇల్లు రానివారు ఆందోళన చెందవద్దని ఇల్లు రానివారికి రెండో విడతలో వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. పేద ప్రజల సొంతింటి కల నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అధికారులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

# చేర్యాల డివిజన్ సాధనే లక్ష్యంగా భవిష్యత్ కార్యచరణ

మనప్రజాప్రతినిధి //చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశానికి బుట్టి సత్యనారాయణ అధ్యక్షత వహించగా ఈసందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్ మాట్లాడుతూ.. నా వ్యక్తిగత ప్రయోజనాల కంటే నేనున్న పార్టీ ప్రయోజనాల కంటే ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని తెలిపారు. 2025 డిసెంబర్ లోపే రెవెన్యూ డివిజన్ సాధించాలనే లక్ష్య సాధనలో భాగంగా ప్రత్యక్ష







పోరాటానికి జేఏసీ సిద్ధమైందని అన్నారు. త్వరలో విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, ఉద్యోగ,ఉపాధ్యాయ ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని బలోపేతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని పేర్కొన్నారు. డివిజన్ సాధనకు ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, మల్లిగారి యాదగిరి, కరెడ్ల రఘుపతి రెడ్డి, టీవీ నారాయణ, బుట్టి భిక్షపతి, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవితకు బాట




ఆమదాలవలస//ప్రజాప్రతినిధి: కార్పొరేట్ సంస్థలకు దీటుగా విద్యార్థుల బంగారు భవితకు బాట వేయగలిగేది ఒక దేశం పార్టీయేనని స్కూల్ చైర్మన్ ఇల్లాకల ప్రభాకర్ అన్నారు. విద్యా వ్యవస్థకు సంబంధించి ప్రతిపాఠశాలలో అతిపెద్ద పండుగగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం సమావేశాన్ని గురువారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో విద్యా రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ ప్రభుత్వ బడుల్లో చదువుకున్న విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందించనుందని గ్రామ వార్డు మెంబర్ నుండి పార్లమెంట్ సభ్యుల వరకు పాఠశాల పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో పాల్గొని విద్యాభివృద్ధికి దోహదపడటం ఒక మంచి పరిణామమన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అనేక అంశాలను తెలియపరిచారు. గురువారం నాడు మండల కేంద్రంలో జిల్లా సరుబుజ్జిలి మండల కేంద్రంలో లో హై స్కూల్, మండల పరిషత్ స్కూల్ తో పాటు మండలంలో అన్ని గ్రామాల్లోని పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జరిగిన కార్యక్రమంలో మండలంలోఈ సమావేశంలో ఆయనతోపాటు ప్రత్యేకధికారి, , విద్యాశాఖ ఇతర శాఖ అధికారులు, బిజెపి నేత గోవిందరావు టిడిపి నాయకులు ఎండ రామారావు డాక్టర్ సాహితీ ప్రియదర్శిని రవి ప్రధానోపాధ్యాయులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మనిషి జీవితాన్ని మార్చే శక్తి చదువుకు వుంది...





మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఉన్నత శిఖరాలకు ప్రభుత్వ విద్య. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చెస్ క్రీడా పై శిక్షణ ఏర్పాటు చేస్తాం.విద్యార్థులు పట్టుదల, కృషితో చదివితే జీవితంలో ఉన్న స్థాయికి చేరుకోగలరని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. గురువారం తిరుపతి కొర్లగుంట లోని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. నేడు కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ గారి నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, ఉచితంగా యూనిఫామ్, షూ లు అందిస్తున్నారని, అదేవిధంగా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 13000 జమ చేయడం జరిగిందని తెలియజేశారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో కూడా ఈ విధంగా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాలు లేవని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చానని గుర్తు చేశారు. చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు జీవితంలో కష్టాలను ఎదుర్కొనే శక్తి అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. గురువులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల తెలివితేటలను పెంచేందుకు త్వరలో ప్రతి పాఠశాలలో చెస్ క్రీడ పై శిక్షణ ఏర్పాటు చేస్తామని ఈ విషయాన్ని తాను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు వివరించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలకు తుడా తోపాటు తన వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని పాఠశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రవిచంద్రన్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ రవికుమార్, పాఠశాల చైర్మన్ వాణి, ఇన్చార్జి చైర్మన్ రహంతుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేరెంట్స్ డే మీటింగ్

ఏర్పేడు//మనప్రజాప్రతినిధి:ఏర్పేడు మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పంగూరు నందు, మెగా పేరెంట్స్ డే మీటింగ్ ఘనంగా నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో, తల్లిదండ్రులు,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది,కార్యక్రమం లో తల్లి తండ్రులుకు, పిల్లల చదువులు పట్ల జాగ్రత్తగా ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు అలాగే పిల్లల దృఢంగా ఉండాలని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. హెచ్ఎం రామచంద్రయ్య మాట్లాడుతూ, తల్లిదండ్రులుకు, ప్రభుత్వం అందించే, డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం కార్యక్రమంల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, భారీ ఎత్తున పిల్లల తల్లిదండ్రులు. పాల్గొనడం జరిగి




# బుల్లెట్ బండిపై పదివేల కిలోమీటర్ల ఆధ్యాత్మిక యాత్ర



-పూర్తిచేసిన ప్రవీణ్ కుమార్ శాస్త్రి
-అభినందించిన సృజన సేవా సంస్థ

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 10 :భారత దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను బుల్లెట్ బండిపై చుట్టి రావాలన్నది ఆ యువకుని చిరకాల తపన. తన తపనను ఇటీవలే పూర్తి చేసుకున్నాడు సత్తుపల్లి నివాసి, యువ పురోహితుడు ఉప్పల ప్రవీణ్ శాస్త్రి. ఆ సందర్భంగా ప్రవీణ్ ను మంగళవారం విశ్వశాంతి విద్యాలయంలో సృజన సాహితీ సమాఖ్య అభినందించింది. వివరాలలోకి వెళితే...సత్తుపల్లి పట్టణంలో ద్వారకాపురి కాలనీలో నివాసం ఉంటున్న ఉప్పల ప్రవీణ్ కుమార్ శాస్త్రి చాలాకాలంగా బుల్లెట్ బండిపై భారతదేశంలో పర్యటించి ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించి తన ఆధ్యాత్మిక యాత్రను పూర్తి చేయాలని తపనపడేవారం. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా ముందుగా సేకరించి, వనరులు సమకూర్చుకొని మిత్రులతో కలిసి వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. చివరి క్షణంలో మిత్రబృందం ఆగినా,తన బంధువు శరత్ కుమార్ వర్మతో కలసి భారతయాత్ర ఆధ్యాత్మిక యాత్ర ప్రారంభించారు. చెరొక బుల్లెట్ పై హైదరాబాద్ లో ప్రయాణం ప్రారంభించి నెల రోజుల వ్యవధిలో పదివేల కిలోమీటర్ల దూరాన్ని ముప్పై రోజులలో పూర్తిచేసుకుని సత్తుపల్లి చేరుకున్నారు. ఈ కాల వ్యవధిలో దక్షిణ,ఉత్తర భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, హర్యానా,హరిద్వార్,ఉత్తరప్రదేశ్, బీహార్,జార?ండ్, ఒరిస్సా లమీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం మీదుగా తెలంగాణ లోకి తిరిగి ప్రవేశించినట్లు ఉప్పల ప్రవీణ్ తెలిపారు.తన ఆధ్యాత్మిక యాత్రలో చార్ ధామ్ తోపాటు ఉత్తర, దక్షిణ భారత దేశంలోని అన్నీ ముఖ్య క్షేత్రాలను సందర్శించినట్లు తెలిపారు . ఈ సందర్భంగా సృజన సాహితీ సమాఖ్య మంగళవారం ప్రవీణ్ కుమార్ ను సత్కరించారు కార్యక్రమంలో సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, నాగేశ్వరరావు లతో పాటు నరసింహారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, వీరాస్వామి పాల్గొన్నారు.

# ఇందిరా చేయూత మహిళా అభ్యుదయ బాట



మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా : సంగారెడ్డి జిల్లాలో జరా సంఘం మండలంలో గల కుప్పా నగర గ్రామంలో ఇందిర మహిళా శక్తి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పానగర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ యాదగిరి గారు మాట్లాడుతూ మహిళలు తల్చుకుంటే ఏదైనా సాధించవచ్చు కుటుంబంలో ని చిన్న, పెద్ద, ముసలి వాళ్లను చూసుకోవడమే కాక కుటుంబ ఆర్థిక వనరులను ఏర్పాటుచేసుకునే సత్తా మహిళలకు ఉంది. కుటుంబం ఆర్థికంగా ఎదగడానికి మహిళలు కూడ తమవంతు సహకారంగా ఉండాలనే సదుద్దేశం తో ఈనాడు ప్రభుత్వం మహిళ లకు స్వతహా గా ఎదగాడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది అందులో భాగంగా మహిళలకు మహిళ శక్తి క్యాంటీన్, మహిళ పెట్రోల్ బంక్,%=జ% లో బస్సులు అద్దెకివ్వడం,అమ్మఆదర్శ పాఠశాల,లోన్ ప్రమాద భీమా లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి మహిళ లు సొంతంగా తమ ఆదాయ ని సమాకుర్చుకునేందుకు అతి తక్కువ వడ్డీ తో మరియు సబ్సిడీ లతో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది.ఈ పథకాలను ఉపయోగించుకొని మహిళలు దేశ అభివృద్ధిలో కూడా భాగస్వాములు అవ్వాలని కోరుకున్నారు. ఈ కార్య క్రమంలో కుప్పానగర్ గ్రామ సహకార సంఘాల మహిళలు పాల్గొన్నారు

# చదువుల్లో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కీలకం



శ్రఆమదాలవలస//ప్రజాప్రతినిధి: సరుబుజ్జిలి చదువుల్లో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల సరుబుజ్జిలి మండల లో గోనపాడు గ్రామం లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ దామంధరావు అధ్యక్షతన మెగా పిటిఎం గురువారం పాఠశాలలో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్ మాట్లాడుతూప్రస్తుత విద్యారంగంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి, భవిష్యత్తు కార్యాచరణ కొరకు పలు అంశాల పైన ప్రసంగించారు. ప్రస్తుతం విద్యారంగంలో మంచి మార్పులతో సంస్కరణలు తెస్తూ తద్వారా ఉపాధి అవకాశాల కోసం పిల్లల్లో బాధ్యతతో కూడిన విద్యను అవలంబించాలని తెలియజేశారు .యువత అవగాహన రాహిత్యంతో మాదకద్రవ్యాల వినియోగంలో తమ బంగారు భవిష్యత్తును పూర్తిగా నాశనం చేసుకుంటున్నారని, వారు అబారిన పడకుండా ఉండేందుకు ఆయన ప్రేరణాత్మక ఉపన్యాసమిచ్చారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభివృద్ధి నివేదికను ప్రవేశపెట్టారు. తల్లికి వందనం కార్యక్రమం, తల్లిదండ్రులకు రంగవల్లి ,టగ్ ఆఫ్ వార్ మొదలైన కార్యక్రమాలు చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు గ్రామం సర్పంచ్ గారు విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# 10 మందిపై కేసులు నమోదు

**-జిల్లా వ్యాప్తంగా అక్రమ వడ్డీ , ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల కొరడా.**

**-తాకట్టు పెట్టుకున్న పలు వాహనాలు స్వాధీనం.**



మనప్రజాప్రతినిధి/ రాజన్నజిల్లా జూలై ,10 : రాజన్నసిరిసిల్లజిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై గురువారం ఉదయం పోలీసులు 20 టీమ్ లగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న ఎనమిది మందిని అదుపులోకి తీసుకొని సుమారుగా 60,00,000/- రూపాయల విలువ గల వివిధ డాక్యుమెంట్లతో పాటుగా తాకట్టు పెట్టుకున్న పలు వాహనాలు(04 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో.) స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొత్తంలో




అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆ తరువాత అప్పులు, అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ గారు కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని, అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.అప్పు తీసుకోవడం,ఇవ్వడం నేరం కాదు, కానీ ,ఆర్బిఐ నియమ నిబందనలు,తెలంగాణా మనిలెండింగ్ చట్టంలోని నిబందనల ప్రకారం చట్ట బద్దంగా ఎవరైనా లైసెన్స్ తొ అప్పులు ఇవ్వవచ్చు, తీసుకోవచ్చు కాని చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు

# సాంస్కృతిక సంబరాలు



తిరుమలగిరి//మనప్రజాప్రతినిధి:ఇందిరా మహిళ శక్తి కళాజాత సాంస్కృతిక సంబరాలు మన ప్రజా ప్రతినిధి తేదీ 10 7 2025 గురువారం తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం జలాల్ పురం గ్రామంలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ వెన్నెల నాగరాజు ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీఎం మధుసూదన్ మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని, ఈ డబ్బులతో చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకుంటూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు, తద్వారా మహిళలు సాధికారత సాధించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీ సీ విజయలక్ష్మి ,కళాకారులు ఈర్ల సాయి, చల్లా లక్ష్మి, ప్రియాంక, స్రవంతి, ప్రియదర్శిని, శిరీష, ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు



**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా జూలై-10: జిల్లాలో ఎరువులు , విత్తనాల స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని విక్రయదారులను, అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం ముస్తాబాద్ మండలంలోని శ్రీనివాస్ ఎరువులు విత్తనాలు, కోరమండల్ మన గ్రోమోర్, విక్రయ దుకాణాలను , గోదాములను, ఆవునూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎరువులు విత్తనాలు దుకాణాల్లో ఎరువులు, విత్తనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ ఎరువులు %ఒ% విత్తనాలు, కోరమండల్ మన గ్రోమోర్ విక్రయ దుకాణాలలో, ఆవునూరు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్ రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేయగా కోరమండల్ మన గ్రోమోర్ గోదాములో యూరియా స్టాక్ లేనట్లు గమనించి సదరు దుకాణంకు నోటీసులు జారీ చేయవలసిందిగా తెలిపారు. సదరు నోటీసులకు సరైన సంజాయిషీ సమర్పించి యూరియా స్టాక్ వెంటనే తెప్పించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని , కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని విక్రయ యజమానులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం,సంబంధితవ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పౌర్ణమి వేడుకలు



మనప్రజాప్రతినిధి //శ్రీకాళహస్తి నియోజకవర్గం:శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీ సమీపంలో పొన్నాల ఆలయం పక్కన ఉన్నటువంటి శ్రీ షిరిడి సాయి నాథ మందిరంలో ఈరోజు గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 10 గంటల వరకు ఎంతో నిష్టతో పూజలు అభిషేకాలు అన్నదానాలు జరిపారు ఈ సందర్భంగా షిరిడి సాయినాథ్ మందిరం అర్చకులు మాట్లాడుతూ ఈ మందిరంలో ప్రతి గురు పౌర్ణమి నాడు అంగరంగ వైభవంగా ఈ గురు పౌర్ణమి పండుగను జరుపుతాము అదేవిధంగా దాతలు భక్తులు ఇచ్చినటువంటి కానుపులతో అన్నదానం నిర్వహిస్తామన్నారు దీంట్లో భాగంగా ఈ ఆలయ కమిటీ మెంబర్లు మరియు సాధారణ భక్తులు పాల్గొని యొక్క గురు పౌర్ణమి వేడుకలను విజయవంతం చేశారు.

# మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు..





మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి భీమా, కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తాం జాతీయ మత్స్య రైతుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఖమ్మం మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలి మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్య రైతుల సాధక బాధకాలను సుదీర్ఘంగా చర్చించారు. మత్స్య రైతులకు భీమా, కిసాన్ క్రెడిట్ కార్డు మంజూరు, ఇతర సదుపాయాల కల్పన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.భారతదేశంలో 3 సంవత్సరాలకు సరిపడా ఆహార ఉత్పత్తుల నిలువ సామర్థ్యం కలిగి ఉన్నామని అన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని యువత కూడా రైతాంగం వైపు ఆసక్తి చూపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, సంబంధిత అధికారులు, మత్స్య రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ మిస్సింగ్

మనప్రజాప్రతినిధి//మిరుదొడ్డి: నా పేరు ఎండి ఫర్ జాన భర్త పేరు అబ్దుల్ రహ్మాన్ మా నివాసం వచ్చేసి సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం విరుదొడ్డి గ్రామంలో నివసిస్తున్నాం మా ఇంటి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్:1455/2024 తప్పిపోవడం జరిగింది మా ఇంటి హౌస్ నెంబర్ 10బి8/12ఏ -మేంగత నెల రోజుల క్రితం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇన్వెస్టిగేషన్ చేసి మాకు ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఇస్తా అన్నారు. దయచేసి మా ఇంటికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంటు ఎవరికైనా కనబడితే మాకు చెప్పగలరు మా ఫోన్ నెంబర్:8978164850.



# అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

మనప్రజాప్రతినిధి// గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః గురు పౌర్ణమి అనేది భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన పండుగ, ముఖ్యంగా హిందూ మతం, బౌద్ధ మతం మరియు జైన మతం అనుసరించేవారికి. ఇది గురువులు, ఉపాధ్యాయులు మరియు మార్గదర్శకులకు పట్ల గౌరవం తెలియజేసే రోజు ఈ రోజు వేదాలను సంకలనం చేసి మహాభారతాన్ని రచి%శీ%చిన వేద వ్యాస మహర్షి పుట్టినరోజు ఈ రోజు, మహర్శి పుట్టిన రోజును సమస్త మానవళి గురపౌర్ణమిగా



జరుపుకుంటారు గురూపౌర్ణమి సందర్బంగా జహీరాబాద్ నియోజక వర్గం లో గల బర్దిపూర్ గ్రామంలో శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్రా వైద్యరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజానర్సింహా గారు ఆశ్రమంలో లింగ పూజా, మరియు హోమం లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. మంత్రి గారు మాట్లాడుతూ ఎంతో ప్రశాంత వాతావరణంలో ఆశ్రమన్ని నెలకొల్పి పేద, ధనిక, కులమత భేదాలు లేకుండా వేద పాఠశాల నిర్వహిస్తున్న శ్రీ అవధూత గిరి మహారాజ్ గారికి గురుపౌర్ణమి సందర్బంగా అభినందనలు తెలిపారు.మనిషిలోని అజ్ఞానని తొలగించి జ్ఞానాన్ని పెంపోందిచేవారు గురువులు కాబట్టి మనిషి తన జీవితం లో ఒక్కో మెట్టు ఎదగడానికి దోహద పడే ప్రతి ఒక్కరు కూడా గురుసమానులే.గురువు అంటే మనకు తెలియని ఏ విషయాన్నిఅయినా తెలిపే వారు వయసులో పెద్ద కానీ చిన్న కానీ మనకు గురువుతో సమానమే అని తెలిపారు.స్వామి వారిచే రచించ బడిన పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రముఖులకు అందచేశారు. అనంతరం అన్నప్రాసదాన్ని స్వీకరించి ఆశ్రమ బాగోగులు తెలుసుకున్నారు కేంద్ర మాజీ మంత్రి రాక కేంద్ర మాజీ వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖుబా గారు గురు పౌర్ణమి సందర్బంగా ఆశ్రమానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు మంత్రి గారిని సత్కరించారు.ట్రస్ట్ చైర్మన్... అల్లాడి వీరేశం దత్తగిరి ట్రస్ట్ చైర్మన్ గా వ్యవహారిస్తున్న అల్లాడి వీరేశం గారు పాద పూజాచేసుని, అనసూయ మాత గారి తులా భార కార్యక్రమం నిర్వహించారు.గత దాశబ్ద కాలంగా చైర్మన్ గా ఎన్నో విశిష్ట సేవకార్యక్రమాలు నిర్వహిస్తూ స్వామి వారి మన్ననలు పొందిన అల్లాడి వీరేశం గారిని మహామండళేశ్వర శ్రీ డాక్టర్ సిద్దేశ్వరానంద స్వామి వారి చేతులమీదుగా సత్కరించి ఆశీర్వదింపబడ్డారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్, వేణుగోపాల్, రాఘవేంద్ర, రాజకుమార్ స్వామి, పండరినాథ్, శంకరయ్య, శ్రీకాంత్ రెడ్డి మరియు మండల కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

# తోలుబొమ్మల కళకు జీవం

ప్రజాప్రతినిదిన్యూస్//ధర్మవరం: నిమ్మలకుంట పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ దళవాయి చలపతిరావు గౌరవపూర్వకంగా కలిసిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం తోలుబొమ్మల కళకు జీవం నింపిన నిమ్మలకుంట కళాకారుడు చలపతిరావు ను ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటిచ్చి వారి సమస్యలను అడిగి





తెలుసుకున్నారు. తోలుబొమ్మలాటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటాయని వారు స్పష్టం చేశారు. తోలుబొమ్మల కళకు నిజంగా చలపతిరావు జీవం నింపడం జరిగిందని, నేడు దేశ స్థాయిలో వారు గుర్తింపబడటం మన ధర్మవరానికే గర్వకారణం అని తెలిపారు ఆయన జీవితంలో తోలుబొమ్మల కళను కాపాడేందుకు చేసిన సేవలను కొనియాడారు. నిమ్మలకుంట గ్రామాన్ని తోలుబొమ్మల గ్రామం గా గుర్తిస్తూ, చలపతిరావు ని గ్రామ సాంస్కృతిక ప్రతీకగా గుర్తించారు. దళవాయి చలపతిరావు అంతరిక్షాన్నే ఆకట్టుకునే కళ%-%అత్యంత ప్రాచీనమైన, అపురూపమైన తోలుబొమ్మలాటను సమర్పణతో ముందుకు తీసుకువచ్చిన మహోన్నత కళాకారుడు అని వారు కొనియాడారు.ఆయన జీవితంలో చాలామంది కళాకారులకు ప్రేరణగా నిలిచారు. చేతితో తయారుచేసే తోలుబొమ్మల తయారీ, ప్రదర్శనలు నిర్వహించడం, తదుపరి తరం కళాకారులకు శిక్షణ ఇవ్వడం తదితర రంగాలలో ఆయన చూపిన అంకితభావం అద్భుతమైంది అని తెలిపారు. దళవాయి చలపతిరావు ఒక కళాకారుడే కాదు %-% మన సంస్కృతికి వారసుడు, భవిష్యత్ తరాల కోసం సజీవంగా ఉంచే బ్రాండ్ అంబాసిడర్. ఆయన వంటి వారు మన మట్టికి గర్వకారణం. ఈ కళను ప్రోత్సహించడం, అలాంటి కళాకారులకు మద్దతు ఇవ్వడం మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ కట్టుబాటు, అని తెలిపారు. ప్రత్యేకంగా మంత్రివర్యులు హైలైట్ చేసిన అంశాలు: నిమ్మలకుంట గ్రామాన్ని తోలుబొమ్మల గ్రామం గా గుర్తు చేస్తూ, దళవాయి గారిని గ్రామ సాంస్కృతిక ప్రతీకగా గుర్తింపు ప్రభుత్వ ప్రోత్సాహంతో సాంప్రదాయ కళలను కాపాడేందుకు కృషి చేస్తామన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, గోనుగుంట్ల భూషణ, ఓబులేష్, నబి రసూల్, శ్యామ్ రావు, గిర్రాజు నగేష్, రాజారెడ్డి, రాజు, లక్ష్మీనారాయణ, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

మనప్రజాప్రతినిధి//కొత్తపేట: కొత్తపేట మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు తల్లిదండ్రుల ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం దర్మవరం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విద్యశాఖ మంత్రి నారా లోకేష్ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక



అడుగు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా ఈరోజు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు ప్రపంచంలో చదువుకుఉన్న విలువలతోనే మంచి సమాజాన్ని ఎక్కడైనా స్థాపించవచ్చునని హెడ్ మాస్టర్ హాసీం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అనే కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ వార్డ్ ఇంచార్జ్ కేతా శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమం మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ హసిం అధ్యక్షతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమం అటు విద్యార్థులకు ఇటు తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ఒక పండుగలాగా జరగడం ఎంతో సంతోషకరమైన ది అని తెలిపారు చదువు యొక్క విలువను తెలుసుకున్న నాడే చక్కటి జీవితం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు తల్లులు ఫస్ట్ బహుమతి సి.చంద్రకళ, రెండో బహుమతి ఎం . జ్యోతి, తండ్రులకు ఫస్ట్ బహుమతి ఎస్ నారాయణస్వామి, రెండో బహుమతి జి జీవన్ కుమార్ లకు బహుమతులను కూడా అందజేశారు. అదేవిధంగా విద్యార్థులు నృత్యం ప్రదర్శించి తల్లిదండ్రులను ఆనందపరిచారు తదుపరి ప్రోగ్రెస్ కార్డుల ద్వారా విద్యార్థుల యొక్క పురోగతిని తల్లిదండ్రులతో ఆధ్యాపకులతో పంచుకోవడం జరిగిందని హెడ్మాస్టర్ హాసీం తెలిపారు. తదుపరి కేత శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ఎంతగానో ఉపయోగపడే కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు అదేవిధంగా చదువుకునే విద్యార్థులకు సెల్ ఫోన్లు వంటి ఇవ్వకుండా వారి శుభ్రత పట్ల విద్యార్థులకు చదువుల పట్ల తల్లిదండ్రులు కొద్దిగా శ్రద్ధ పెట్టి విద్యార్థులను మంచి భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ కేత శ్రీనివాసులు ,స్కూల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రమేష్ , ఉపాధ్యక్షులు లక్ష్మీదేవి, స్కూల్ కమిటీ నెంబర్స్ ఎం. అశ్విని, ఎం. దొడ్డప్ప. పుష్పాంజలి, రమణ, మరియు మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ హాసీం, టీచర్స్ బి .కాంతమ్మ, సి.వెంకటరమణ,బి. లక్ష్మీదేవి, బి. కవిత, సి. శిరీష, ఎం. వీణ, బి. అన్నపూర్ణ, బి. చంద్రకళ, బి లక్ష్మీదేవి మరియు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఎనగుర్తి ప్రాథమిక పాఠశాలలో చేతివ్రాత పుస్తకాలు పంపిణీ

అక్బర్పేట్ భూంపల్లి//మనప్రజాప్రతినిధి: సిద్దిపేట జిల్లా అక్బర్పేట్ భూంపల్లి మండలంలోని ఎనగుర్తి ప్రాథమిక పాఠశాలలో ఈరోజు విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్,స్కూల్ ఐడి కార్డు,మరియు బెల్ట్స్, చేతివ్రాత పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలోని స్పోర్ట్స్ డ్రెస్ శ్రీ డాక్టర్ క%శీ%చర్ల బ్రహ్మణి (యూఎస్ఏ) బెల్టులు, చేతివ్రాత పుస్తకాలు ప్రధానోపాధ్యాయులు శ్రీ రాజి రెడ్డి స్కూల్ ఐడి కార్డ్స్:





భరత్ పిల్లలకు అందించడమైనది, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ అంజయ్య గౌడ్ సార్ , మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ప్రభాకర్ రెడ్డి సార్ ప్రవీణ్ గారు, రవీందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

తలుపుల//ప్రజాప్రతినిధి న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తలుపుల మండలం పరిధిలోనిగుండువారి పల్లి గ్రామానికి చెందిన ఉడుములు కుర్తి అశోక్ కుమార్ కి . 10,00000 రూపాయలు చెక్కును శాసనసభ్యులు కందికుంట ప్రసాద్, మాజీ సర్పంచ్ మడక రామ్మోహన్, స్థానిక టిడిపి నాయకుడు తలుపుల ప్రధాన కార్యదర్శి జయచంద్ర బాధితుని తండ్రికి చెక్కు అందజేశారు, :- కొడుకు బాగా లేని విషయం బాధితుని తండ్రి మాజి సర్పంచ్ రామ్మోహన్ కు తెలియజేయడంతో ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఎమ్మెల్యే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కదిరి ఎమ్మెల్యే శ్రీ కందికుంట వెంకట ప్రసాద్ రాసిన లేఖ, ప్రభుత్వం రూ. 10,00,000 (పది లక్షల రూపాయలు మాత్రమే) వరకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శ్రీమతి ఉడుములకుర్తి అశోక్, పెద్దన్నవారిపల్లి(ఆర్), తలుపుల, అనంతపురం వారికి అవసరమైన చికిత్స అందించాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.దాని ఆవరణలతో సహా. సీఎం రిలీఫ్ ఫండ్ కు సి ఏం ఆర్ ఎఫ్ - చికిత్స కోసం స్పార్ష్ ఆసుపత్రికి సి ఏం ఆర్ ఎఫ్ కింద ఎల్ ఓ సి మంజూరు చేశారు.



# ఘనంగా సన్మానం



మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి :తిరుమలగిరి మండల కేంద్రంలోని అక్షర సైనికుడు, ప్రజా కళాకారుడు, రచయిత, దర్శకుడు నవతెలంగాణ ఎడిటర్ రాంపల్లి రమేష్ ను గురువారం తిరుమలగిరి మండల సామాజిక ఉద్యమ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన రాంపల్లి రమేష్ కొన్ని సంవత్సరాలుగా పత్రికా రంగంలో పని చేస్తూ నేడు నవ తెలంగాణ దినపత్రిక ఎడిటర్ గా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తాటిపాముల గ్రామస్తులు, తోటి ఉద్యమ సహచరులు మరియు ప్రజా సంఘాలు తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్, మాజీ ఎంపీ కొత్తగట్టు మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ, ఉపాధ్యక్షులు గోవర్ధన్, నాయకులు మధుసూదన్ రెడ్డి, చారి తోటి సహచరులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తిరుమలగిరి తుంగతుర్తి, అర్వపల్లి, సూర్యాపేట మాజీ ఎంపీపీలు పాల్గొని రమేష్ చేసినటువంటి సేవలను ప్రధానంగా ఎర్ర జెండా పట్టి 1990 నుంచి 2005 వరకు జరిగినటువంటి ఉమ్మడి నల్గొండ జిల్లా సాంస్కృతిక ఉద్యమంలో సాక్షరతా ఉద్యమంలో సమభావన ఉద్యమంలో కూడా అనేక విధాలుగా కృషి చేసినటువంటి వ్యక్తి రమేష్ అన్నారు. ప్రజా కళాకారునిగా, రచయితగా జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర వ్యాప్తంగా సాంస్కృతికి ఉద్యమాన్ని నడిపించినటువంటి, ఉమ్మడి ప్రజానాట్యమండలికి నాయకత్వం వహిస్తూ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపిస్తూ, ప్రజలను చైతన్యవంతులుగా చేసిన రమేష్ ఈరోజు నవతెలంగాణ ఎడిటర్ గా నియామకం కావడం చాలా సంతోషకరం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య అర్వపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు తుంగతుర్తి మాజీ ఎంపీపీ సీతయ్య, చివ్వెంల మాజీ ఎంపీపీ జోగునూరు కరుణ ప్రస్తుత మాజీ ఎంపీటీసీ సూర్యపేట జీడి బిక్షం ప్రముఖ నాయకులు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దీన్ దయాల్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కందుకూరు సోమన్న, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుకూరి ప్రవీణ్, వంగరి బ్రహ్మం, ఎర్ర శ్రీనివాస్, చేను శ్రీనివాస్, విలేఖరి పులిమామిడి మల్లేష్, కందుకూరి కాంతయ్య, గర్దాస్ చంద్ర నారాయణ కారు పోతుల అంజయ్య నవతెలంగాణ రిపోర్టర్ నెల్లుట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు

# పూజా కార్యక్రమం లో పాల్గొన్న... ఎమ్మెల్యే మట్టా రాగమయి



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 10.:ఖమ్మం జిల్లా,సత్తుపల్లి పట్టణంలోని శ్రీ జలగం వెంగళరావు పార్క్ ఎదురుగానున్న సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి పండుగ సందర్బంగా భక్తులతో కలిసి సాయి బాబా గుడిలోని పూజా కార్యక్రమం మరియు అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గోని, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు గురుపౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన.. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు, పిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా ఆలయ కమిటీ, కార్యవర్గ సభ్యులు గౌరవాధ్యక్షులు జానకి రామయ్య, అధ్యక్షులు గుడిమెట్ల గాంధీ, ప్రధాన కార్యదర్శి మొరిశెట్టి సాంబశివరావు, కోశాధికారి గుండు ఉమా మహేశ్వరరావు, సహాయ కార్యదర్శి బెజవాడ శ్రీనివాసరావు తదితర సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్



తనకల్లు//ప్రజాప్రతినిధి న్యూస్: తనకల్లు మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటచలపతి ఆధ్వర్యంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ (పి టి ఎం 2.0) వైభవంగా ఒక పండుగ వాతావరణం లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల తాహశీల్దార్ సయ్యద్ సాబుద్దీన్, ఎంపీడీవో, రామనాయక్ తెలుగు యువత అధ్యక్షులు కావాడి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల అధికారులు మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ రంగమైన అభివృద్ధి చెందుతుందని బలంగా విశ్వసించే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాభివృద్ధిలో కూడా సమాజం కీలక భాగస్వామి కావాలన్నదే వారి ప్రధాన ఆకాంక్ష. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాల మధ్య సంబంధాలను బలపరచడం ద్వారా మన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను మరింత అభివృద్ధి చేయవచ్చని సంకల్పించి అందులో భాగంగానే పేరెంట్ టీచర్స్ మీటింగ్ ద్వారా 6-14 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఉచిత విద్యను ఒక ప్రాథమిక హక్కుగా గుర్తించి ప్రభుత్వ పాఠశాలల పనితీరును మరింత మెరుగుపరిచే క్రమంలో స్థానిక భాగస్వామ్యం కల్పించి ఈ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను కచ్చితంగా నిర్వహించాలన్నదే మన ముఖ్యమంత్రి ఉద్దేశమని అన్నారు. అనంతరం తెలుగు యువత అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో రాష్ట్రంలో ఏ ఒక్క పేద విద్యార్థి కూడా పేదరికంతో వారు చదువు ఆగిపోకుండా కొనసాగించే విధంగా మన ముఖ్యమంత్రి ఆలోచించి తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఒకటో తరగతి నుండి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి 13000 చొప్పున వారి తల్లులు ఖాతాలోకి జమ చేశారు. అంతేకాకుండా పాఠశాలలో అన్ని రకాల మౌలిక వస్తువులను కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్న సంకల్పంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ద్వారా నాణ్యమైన సన్న బియ్యంతో, చాలా క్వాలిటీ గా విద్యార్థులకు భోజనం చేసి పెట్టే విధంగా చర్యలు తీసుకున్నారని, విద్యా రంగానికి సంబంధించి విద్యార్థుల కోసం వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని, కనుక ప్రభుత్వం అందించే మౌలిక సదుపాయాలను వినియోగించుకొని ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదిగి మీ తల్లిదండ్రులకు, గురువులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ మల్లికార్జున, ఆర్ఐ లు, విఆర్ ఓ లు, వైద్య సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రవిచంద్ర,వైస్ చైర్మన్ నాగమణి కమిటీ మెంబర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయరంగన్ని ప్రవేట్ పరం చేయొద్దు




మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జులై 10 :వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తే ఊరుకోనేది లేదని, ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని,ప్రైవేట్ రంగానికి కట్టబెడుతున్నదని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గాంధీ చౌరస్తా నుండి రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించారు, ముందుగా వ్యవసాయరంగం ఎదుక్కొంటున్న సవాళ్లు - పరిష్కారాలు, అనే అంశంపై సెమినార్ పై తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు కాశబోయిన భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాలుతో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు,లాంటివి రైతులకు తక్కువ ధరకు వస్తాయని, , రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని, తక్కువ వడ్డీకి రుణాలు లభిస్తాయని, మద్దతు ధర లభిస్తుందని ప్రచారం చేశారు,ఇప్పుడు ప్రభుత్వం వ్యవసాయ రంగన్ని, ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని,ప్రైవేట్ రంగానికి ప్రోత్సహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాధవీలత, కళ్యాణి, . తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, మండల కార్యదర్శి అయిత దివాకర్, మండల ఉపాధ్యక్షులు బిస్కి సాయి కుమార్, నగర అధ్యక్షుడు సిరిగోజి రమేష్, బిస్కి స్వామి, అంకం బాలరాజు, మొట్ట అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నిమ్జ్ అధికారుల అత్యాషా




మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా :జహీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కొరకు 2013 లో ఏర్పాటుకు ప్రతిపాదన వచ్చిది. లో భూమిని కో ల్పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇచ్చి భూమిని ప్రభుత్వం తన అదీనం లోకి తీసుకుంటుంది. న్యాల్కల్ మండలంలో గల హుస్సేల్లి నివాసికి 3-21ఎకరాలభూమికి గాను 52,87,500 రూపాయల చెక్కును బ్యాంకు కి పంపించేందుకు గాను సదరు రైతు కు 65,000 రూపాయలను డిమాండ్ చేశారు. బాధితుడు అధికారికి లంచం ఇస్తున్న తరుణంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని మొత్తన్ని స్వాదీనపర్చుకున్నారు. అనంతరం అత్యాషా కు పోయిన డిప్యూటీ కలెక్టర్ రాజా రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సతీష్, డ్రైవర్ దుర్గయ్య లను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు



# ఆత్మీయ సమావేశం

తనకల్లు//ప్రజాప్రతినిధి: శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండలం పరిధిలోని ఎర్ర చెరువు పల్లి. ఎంపీపీ స్కూల్ నందు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు స్కూల్ హెడ్మాస్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యశాఖ మంత్రి నారా లోకేష్ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు .ఇందులో భాగంగా ఈరోజు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు ప్రపంచంలో చదువుకుఉన్న విలువలతోనే మంచి సమాజాన్ని ఎక్కడైనా స్థాపించవచ్చునని హెడ్ మాస్టర్ శ్రీనివాసులుతెలిపారు. ఈ సందర్భంగా ఎర్ర చెరువుపల్లి ఎంపీపీస్కూల్ నందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అనే కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ అశ్వని,ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమం స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు అధ్యక్షతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమం అటు విద్యార్థులకు ఇటు తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ఒక పండుగలాగా జరగడం ఎంతో సంతోషకరమైన ది అని తెలిపారు చదువు యొక్క విలువను తెలుసుకున్న నాడే చక్కటి జీవితం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను కూడా అందజేశారు. అదేవిధంగా విద్యార్థులు నృత్యం ప్రదర్శించి తల్లిదండ్రులను ఆనందపరిచారు తదుపరి ప్రోగ్రెస్ కార్డుల ద్వారా విద్యార్థుల యొక్క పురోగతిని తల్లిదండ్రులతో ఆధ్యాపకులతో పంచుకోవడం జరిగిందని హెడ్మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు. తదుపరి స్కూల్ టీచర్ మహేష్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ఎంతగానో ఉపయోగపడే కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అదేవిధంగా చదువుకునే విద్యార్థులకు సెల్ ఫోన్లు వంటి ఇవ్వకుండా వారి శుభ్రత పట్ల విద్యార్థులకు చదువుల పట్ల తల్లిదండ్రులు కొద్దిగా శ్రద్ధ పెట్టి విద్యార్థులను మంచి భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు ఈకర్యక్రమంలోపిల్లల యొక్క తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

